RNI NO TGTEL/25/A3369

సమస్త ప్రక్షాళనం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 184 ఎడిటర్ : జె. భాస్కర్, ఆదివారం 01-11-2026 పేజీలు : 04 వెల : 2/-

ఆ 53 రోజుల అక్రమ నిర్బంధంపై కోట్లాది ప్రజల స్పందనను ఎప్పటికీ మరువను



- రాజమండ్రి జైలు నుంచి విడుదలై మూడేళ్లు పూర్తయిన సందర్భంగా పోస్ట్
- నాటి మద్దతు జీవితంలో మర్చిపోలేనని చంద్రబాబు భావోద్వేగం
- ప్రజల సహకారంతో 2047 నాటికి తెలుగు జాతిని నెం.1 చేస్తానని ప్రతిజ్ఞ

2లో

అమెరికా మళ్లీ దాడులు చేస్తే- అంతే గటిగా ఎటాక్ చేయండి'



- మొజ్తబా ఖమేనీ కీలక ఆదేశాలు
- పశ్చిమాసియాలో యుద్ధం అంతకంతకూ ముదురుతోంది.
- ఈ క్రమంలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ కీలక వ్యాఖ్యలు చేశారు.

రాబోయే కాలం తెలంగాణలో

అంధకారం!!

- కరెంట్ కష్టాలతో కుదేలవుతున్న రైతులు, సామాన్యులు..
- సీఎం రేవంత్ సొంత నియోజకవర్గంలో రోడ్డెక్కిన రైతులు..
- కాంగ్రెస్ వస్తే కరెంటు పోతుంది అన్న విపక్షాల మాటలు నిజం కాబోతున్నాయా..?
- అధికారంలోకి రాకముందు రేవంత్ చెప్పిన మాటలు ఎక్కడికి వెళ్లాయి?
- అప్పటి అధికార బీ.ఆర్.ఎస్.పై ఆయన చేసిన విమర్శలు ఏమైయ్యాయి..?
- ప్రస్తుత విద్యుత్ కోతలపై ప్రజలకు ఆయనిచ్చే సమాధానం ఏమిటి..?
- అన్ని వర్గాల ప్రజలు అతలాకుతలం అవుతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదు..?



2

హైద్రాబాద్: ఎల్ నీనో దెబ్బతో అల్లాడిపోతున్న అన్నదాతలకు, కరెంట్ కోతల రూపంలో మరో ముప్పు ముంచుకొచ్చింది. బోర్ల మీద ఆధారపడి సాగు చేస్తున్న రైతుల కన్నీళ్లను చూస్తూ ఉంటే కడుపు తరుక్కుపోతోంది.. నాటి బీఆర్ఎస్ హయాంలో కొంతమేర పచ్చగా కళకళలాడిన పాలాలు, నేడు పవర్ కట్లతో ఎండిపోతుండటం ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ప్రభుత్వాల వైఫల్యాలు, బకాయిల లొసుగులు సామాన్యుడికి అనవసరం.. తమ పాలాలు తడవడానికి, గృహాలు వెలుతురులో ఉండటానికి నాణ్యమైన కరెంట్ ఉందా లేదా అనేదే వారి ఏకైక ప్రశ్న. ఈ నిర్లక్ష్య ధోరణి ఇలాగే కొనసాగితే, కేవలం పంటలే కాదు.. యావత్ తెలంగాణ భవిష్యత్తు కూడా అంధకారంలో చిక్కుతుందనే భయం వెంటాడుతోంది.



భారత వ్యతిరేక శక్తులన్నీ ఏకమయ్యాయి- దేశ విభజనకు కుట్ర చేస్తున్నాయి

దేశాభివృద్ధిని ఎవరూ అడ్డుకోలేరని, విపక్షాల కుట్రలను ప్రజలంతా ఐక్యంగా ఎదుర్కోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనుకునే దిమాగీ నక్సల్స్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ప్రధాని నరేంద్రమోదీ సూచించారు. భారత వ్యతిరేక శక్తులన్నీ ఏకమై, దేశంలో విభజనను ప్రోత్సహించాలని కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. సామాజిక మాధ్యమాల వేదికగా అబద్ధాలను, వదంతులను వ్యాప్తి చేస్తూ అస్థిరతను సృష్టించే పనిలో నిమగ్నమయ్యాయని మండిపడ్డారు. "ఇప్పుడు దేశంలో ప్రతిపక్షాలు తమ బాధ్యతలను విడిచిపెట్టాయి. ఇవి నిరసనలకు బదులు అడ్డంకులు సృష్టించేవిగా మారాయి. నిరాశతో ఆ పార్టీలు దేశ అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తున్నాయి. వారు చేస్తున్నది

మిగతా 2లో

ఏపీ పురపోరుకు సి(యు)ద్ధం!!!

- నేడే 92 పట్టణ స్థానిక సంస్థలకు పోలింగ్
- ఉదయం 7 నుంచి సాయంత్రం 5 వరకు ఎన్నికలు
- 13 కార్పొరేషన్లు, 73 మున్సిపాలిటీలు, 6 నగర పంచాయతీలకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి.. ముగిసిన ప్రచారం
- అధికారం, ఆధిపత్యంపై ప్రధాన పార్టీల గురి



అమరావతి:రాష్ట్రంలో పట్టణ రాజకీయాలు మరింత వేడెక్కాయి. మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. శుక్రవారంతో ప్రచార గడువు ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 92 పట్టణ స్థానిక సంస్థలకు నేడు పోలింగ్ జరగనుంది. ఇందులో 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 73 మున్సిపాలిటీలు, 6 నగర పంచాయతీలు ఉన్నాయి. షెడ్యూల్ ప్రకటించిన 87 మున్సిపాలిటీలు/నగర పంచాయతీల్లో 17 'మున్సిపల్' చైర్‌పర్సన్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి.

ఎల్‌నినో ఎఫెక్ట్.. తాగునీటి కోసం రూ.120 కోట్లు.. మంత్రి సీతక్క కీలక నిర్ణయం

- ఎల్‌నినో ప్రభావం ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు
- నాలుగు జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయానికి రూ.120 కోట్లు
- ఇతర జిల్లాలకు ఒక్కోటి రూ.కోటి చొప్పున నిధులు
- బోరుబావులు, ట్యాంకర్లతో నీటి సరఫరాకు ఏర్పాట్లు
- స్థానిక నీటి వనరులను అందుబాటులో ఉంచాలని ఆదేశం



2లో

- రాప్తాడులోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై మృగాడి దాడి
- ప్రేమించడం లేదంటూ తరగతి గదిలోనే మారణాయుధంతో విచక్షణారహిత దాడి
- అడ్డుకోబోయిన మరో విద్యార్థిని కాళ్లపైనా అదే మారణాయుధంతో దాడి
- ఎవరైనా ముందుకొస్తే చంపేస్తానంటూ ఉపాధ్యాయిని సహా సహచర విద్యార్థులకు హెచ్చరిక
- రక్తపు మడుగులో విద్యార్థిని విలవిల్లాడు తుండగానే క్షణాల్లో మాయమైన రాక్షసుడు
- రెండు తెలుగు రాష్ట్రాలను ఉలిక్కిపడేలా చేసిన దారుణ ఘటన
- ఏపీ ప్రభుత్వం సీరియస్, ఫోన్లో విద్యార్థిని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- మెరుగైన వైద్యం కోసం బెంగళూరు మణిపాల్ ఆస్పత్రికి తరలింపు
- బాలికను తరలించేందుకు గ్రీన్ చానల్ ఏర్పాటు చేయాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరిన విద్యా శాఖమంత్రి లోకేశ్
- చిన్నారి పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్న మంత్రి లోకేశ్, అనంతపురం కలెక్టర్ ఆనంద్
- నిందితుడిని బహిరంగంగా ఎన్ కౌంటర్ చేయాలని డిమాండ్

అనంతలో అమానుషం...

అనంతపురం జిల్లా రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమానుష ఘటన జరిగింది. తరగతి గదిలో.. క్లాస్ టీచర్ పాఠాలు బోధిస్తుండగా, సహచర విద్యార్థులతో కలసి శ్రద్ధగా పాఠం వింటున్న సమయంలో ఓ ప్రేమోన్మాది ప్రత్యక్షమయ్యాడు. తన ప్రేమను అంగీకరించని ఓ విద్యార్థినిపై మారణాయుధంతో విచాక్షణారహితంగా దాడి చేశాడు. రక్తపు మడుగులో పడి బాధిత బాలిక గిలగిలా కొట్టుకుంటుండగా, అడ్డుకోబోయిన మరో విద్యార్థినిపైనా రాక్షసుడు అదే మారణాయుధంతో దాడి చేశాడు. ఎవరైనా పట్టుకునేందుకు ముందుకు వచ్చినా.. ఉన్న చోటు నుంచి కదిలినా అడ్డంగా నరికేస్తానంటూ గట్టి గట్టిగా కేకలు వేస్తూ బీభత్సం సృష్టిస్తూ.. క్షణాల్లో అక్కడి నుంచి మాయమయ్యాడు. ఈ హఠాత్పరిణామంతో పాఠశాలలోని వందలాది మంది విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఉలిక్కిపడ్డారు. శనివారం ఉదయం జరిగిన ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది. ఉపాధ్యాయులు, గ్రామస్తులు, బాధితురాలి బంధువులు, అధికారులు, పోలీసుల కథనం మేరకు..



ఇది నిజం గెలిచిన రోజు.. న్యాయం జరిగిన రోజు

- సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్ట్ పెట్టిన నారా లోకేశ్
- అది నిజం గెలిచిన రోజు, న్యాయం జరిగిన రోజని వ్యాఖ్య
- గత వైసీపీ ప్రభుత్వంపై కక్ష రాజకీయాల ఆరోపణలు
- స్కిల్ కేసులో 53 రోజులు జైలులో ఉన్న చంద్రబాబు



రాబోయే కాలం తెలంగాణలో అంధకారం!!!

కరెంటు కష్టాలు.. రోజుకి కేవలం 6 నుంచి 8 గంటలు మాత్రమే కరెంట్.. పొలాలు ఎండిపోతున్నాయి.. రైతుల జీవితాలు మండిపోతున్నాయి.. సాక్షాత్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం లోనే విపరీతమైన కరెంట్ కోతలు విధిస్తున్నారు.. అక్కడి రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయడం చూశాం.. రేవంత్ రెడ్డి సొంత ప్రాంతంలోనే ఈ పరిస్థితి నెలకొని ఉంటే.. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఎలాంటి పరిస్థితులు నెలకొని ఉంటాయో ఊహించలేము. ఎండాకాలం కాకుండానే ఈ దుర్భర పరిస్థితులు ఉంటే.. భవిష్యత్తులో ఎంతటి భయానక దృశ్యాలు చూడాల్సి వస్తుందో ఊహించుకుంటేనే భయం వేస్తోంది..

అసలే ఎల్ నీనో తో రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే.. బోర్లను నమ్ముకుని వ్యవసాయం చేస్తున్న రైతులు ఇలా కరెంట్ కోతలతో నానా అగచాట్లు పడుతున్నారు.. గడచిన పదేళ్లలో ఎలాంటి కోతలు ఉండేవి కాదు.. కరెంట్ కొనుక్కున్నారా..? విద్యుత్ సంస్థలకు బకాయిలు పడ్డారా..? ఇవన్నీ రైతులకు, సామాన్యులకు అవసరం లేదు.. తమ అవసరాలకు కరెంట్ ఉందా..? లేదా అని మాత్రమే ఆలోచిస్తారు.. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం యావత్తు చీకటిలో మునిగిపోయే పరిస్థితులు తలెత్తబోతాయా..? అన్న భాయాందోళనలు సర్వత్రా నెలకొని ఉన్నాయి.. ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లా, కొండారెడ్డిపల్లిలో శ్రీశైలం – హైదరాబాద్ జాతీయ రహదారిపై రైతులు చేపట్టిన మెరుపు ధర్నా రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించే సొంత నియోజక వర్గం, అందునా ఆయన స్వగ్రామంలోనే విద్యుత్ సరఫరా కుప్ప కూలడం పాలకుల వైఫల్యానికి అద్దం పడుతోంది. ఈ పరిస్థితులు దేనికి దారితీయబోతున్నాయి..

గతంలో రేవంత్ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు అప్పటి ప్రభుత్వం మీద సంచలన విమర్శలు చేశారు.. కరెంట్ కొనుగోళ్లపై ఎన్నో నిరసనలు చేశారు..అయితే ఇప్పుడు రాష్ట్రాన్ని మీరు పాలిస్తున్నారు..

మరిప్పుడు మీరేం చేస్తున్నారు..? నిర్విరామంగా కరెంట్ ఎందుకు సరఫరా చేయలేకపోతున్నారు అని విశ్లేషకులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.. మరి దీనికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏమని సమాధానం చెబుతుంది.? అల్లాడిపోతున్న రైతులకు ఎలా ముఖం చూపించబోతోంది..? ఒక్క రైతులే కాదు, విద్యార్థులు, ఉద్యోగులు, అలాగే పరిశ్రమలు కరెంట్ కష్టాల్లో కూరుకునిపో తున్నాయి.. భవిష్యత్తులో ఏమి చేయాలో అర్థం కాక తలపట్టుకుంటున్నారు..

దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని జాగ్రత్త పడకపోతే.. ఈరోజు కొండారెడ్డి పల్లి, రేపు రాష్ట్రంలోని రైతులు, మిగతా పర్గాలవారు రోడ్డెక్కితే పరిస్థితి ఏమిటి..? తిండి కోసం పోరాడాలా..? బ్రతుబండి నడవడం కోసం పోరాడాలా..? లేక కరెంట్ కోసం పోరాడాలా..? ఇక జీవితమంతా పోరాటాలు చేస్తూనే గడపాలా..? తాము ఓట్లేసి గెలిపించిన నాయకులు ఏసీ రూముల్లో సేద తీరుతుంటే నిరసనలతో తాము స్వేదం చిందిస్తూ చస్తూ బ్రతకాలా..? అని సూటిగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ సామాన్యులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. మరి సీఎం రేవంత్ గారు ఏమని సమాధాన చెబుతారు..? ఈ సమస్యను ఎలా నెట్టుకువస్తారు..? అన్నది ఆసక్తికరంగా మారిందని చెప్పవచ్చు..సమస్య మూలాలు ఎక్కడున్నాయో తెలుసుకుని పరిష్కారం చూపండి అంటూ రైతులు, సామాన్యులు గగ్గోలు పెడుతున్నారు.

ఏపీ పురపోరుకు సి(యు) ద్ధం!!!

ఇందులో 8 చోట్ల అన్ని వార్డులతో సహా పూర్తి స్థాయిలో ఏకగ్రీవం కావడంతో అక్కడ ఎన్నికలు జరగడం లేదు. మిగిలిన చోట్ల ఎక్కువ వార్డులు ఏకగ్రీవమవగా, కొన్ని వార్డులకు మాత్రమే ఎన్నికలు జరుగుతున్నాయి. తొలుత అక్టోబరు 28న పోలింగ్ నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది.

నామినేషన్ల సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలు, సుప్రీంకోర్టు జోక్యంతో ఎన్నికల ప్రక్రియలో కీలకమార్పులు జరిగాయి. దీంతో పోలింగ్‌ను నవంబరు 1కి వాయిదా వేశారు. అవసరమైన చోట 2న రీపోలింగ్, 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఆదివారం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ నిర్వహిస్తారు.

రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి వంటి ప్రధాన నగరాల్లో గెలుపు ఎవరికి దక్కుతుందన్నది ఆసక్తికరంగా మారింది. ఎన్నికలు జరుగుతున్న గ్రేటర్ విశాఖ, విజయవాడ, విజయనగరం, ఏలూరు, మచిలీపట్నం, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కడప, కర్నూలు, అనంతపురం నగరాల్లో మేయర్ పీఠం దక్కించుకోవడం ద్వారా పట్టణ ప్రాంతాల్లో తమ రాజకీయ బలాన్ని నిరూపించుకోవాలని ప్రధాన పార్టీలు భావిస్తున్నాయి. ఈ సారి మేయర్లకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహిస్తుండటంతో ఓటర్లు నేరుగా ఎన్నుకుంటారు.

ఏకగ్రీవాల్లో కూటమిదే పైచేయి:

మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో చైర్‌పర్సన్ పదవులు ఏకగ్రీవంగా ఎన్నికైన స్థానాల్లో అధికార కూటమి ఆధిక్యం ప్రదర్శించింది. టీడీపీకి అత్యధిక స్థానాలు 15, జనసేన, బీజేపీలకు చెరో స్థానం దక్కాయి. అలాగే కూటమి మద్దతుతో 639 మంది వార్డు, డివిజన్ అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. ఈ ఎన్నికల్లో కూటమి పట్టణ ప్రాంతాల్లో తమ పాలనకు ప్రజామోదం ఉందని నిరూపించుకోవాల్సిన అవసరముంది. మరోవైపు వైసీపీకి పట్టణ ఓటర్లలో తమ బలాన్ని తిరిగి చాటుకోవాల్సిన సవాల్ ఎదురవుతోంది. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రచారాస్త్రాలుగా కూటమి మలచుకుంటోంది. అత్యధిక స్థానాల్లో గెలవాలని టీడీపీ, కూటమిలో భాగస్వామిగా పోటీ చేస్తున్న స్థానాల్లో తన రాజకీయ బలాన్ని పెంచుకోవాలని జనసేన చూస్తోంది.

పట్టణ ప్రాంతాల్లో తన ఉనికిని విస్తరించుకునే ప్రయత్నం బీజేపీ చేస్తోంది. ప్రభుత్వ వ్యతిరేకత, స్థానిక సమస్యలు, నామినేషన్ల సందర్భంగా ఎదురైన ఇబ్బందులను ప్రధాన ప్రచార అంశాలుగా వైసీపీ ముందుకు తెస్తోంది.

ప్రచారానికి తెర... పోలింగ్‌పై ఉత్కంఠ:

శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచారం ముగిసింది. చివరి రోజున ఓటర్లను ఆకట్టుకునేందుకు పార్టీలు, అభ్యర్థులు అన్నీ ప్రయత్నాలు చేశారు. ఇంటింటి ప్రచారం, స్థానిక సమస్యలపై హామీలతో ప్రచారం హోరెత్తింది. పోలింగ్ స్వేచ్ఛగా, ప్రశాంతంగా జరిగేలా ఎన్నికల సంఘం, పోలీసు యంత్రాంగం ఏర్పాట్లు చేశారు. గతంలో నామినేషన్లు సందర్భంగా వివాదాలు తలెత్తిన నేపథ్యంలో సున్నిత ప్రాంతాల్లో భద్రత, పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ కీలకంగా మారాయి. మరోవైపు పోటీ చేస్తున్న అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్నికల సంఘం హైకోర్టుకు తెలిపింది. ఓటర్లు అభ్యర్థుల వివరాలు తెలుసుకునేందుకు ఇది ఉపయోగపడనుంది.

ఓటరు తీర్పుపైనే అందరి దృష్టి:

నవంబరు 1న జరిగే పోలింగ్‌లో పట్టణ ఓటర్లు ఎవరికి పట్టం కడతారన్నది ఆసక్తిగా మారింది. అధికార కూటమి తన ఆధిపత్యాన్ని పెంచుకుంటుందా? మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో స్వీప్ చేస్తుందా? వైసీపీ గట్టి పోటీ ఇచ్చి పట్టణ ప్రాంతాల్లో తన పట్టును నిరూపించుకుంటుందా? కార్పొరేషన్లలో మేయర్ పీఠాలు ఎవరికి దక్కుతాయి? అన్నది నవంబరు 3న వెలువడే ఫలితాల్లో తేలనుంది. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు రాష్ట్ర రాజకీయాలకు మరో కీలక పరీక్షగా మారాయి. ఈ ఫలితాలు పట్టణ ప్రాంతాల్లో పార్టీల బలాబలాలకు అద్దం పట్టడమే కాకుండా రాజకీయ పరిణామాలపైనా ప్రభావం చూపే అవకాశముంది.

భారత వ్యతిరేక శక్తులన్నీ ఏకమయ్యాయి- దేశ విభజనకు కుట్ర చేస్తున్నాయి

నిరసనలు కావు, అడ్డంకులు. ఈ వ్యవహారాన్నే వాళ్లు రాజకీయంగా మార్చారు వాళ్లు రాజ్యాంగ మర్యాదలను భగ్నం చేస్తున్నారు. మిత్రులారా.. ఈ శక్తులు దేశాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తున్నాయి. మాతృభూమి బిడ్డల మధ్య గొడవలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు.” ప్రజలంతా ఐక్యంగా ఉండాలని ప్రధాని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. దేశ ఐక్యతే మనల్ని ఒక జాతిగా ముందుకు నడిపిస్తుందని ఆయన ఉద్ఘాటించారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలోనే నేడు దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

ఇది భారత సామర్థ్యానికి చిహ్నం!

ప్రపంచవ్యాప్తంగా రాజకీయ ఉద్రిక్తతలు, ఇంధన కొరత నెలకొన్నప్పటికీ, ఈ సంక్షోభాల నుంచి భార పౌరులను కాపాడుకోగలిగాం. ఇది భారతదేశ సామర్థ్యానికి నిదర్శనమని ప్రధాని మోదీ అన్నారు. “ఇటీవలి కాలంలో ప్రపంచం ఇంధన సంక్షోభంతో సతమతమవ్వడం మనం చూశాం. కొన్ని దేశాల్లో డీజిల్, పెట్రోల్ కొనుగోళ్లపై పరిమితులు కూడా విధించాల్సి వచ్చింది. భారీ జనాభా కలిగి ఉండి, స్వదేశీ పెట్రోలియం ఉత్పత్తి తక్కువగా ఉన్న భారత్‌లో అతిపెద్ద సంక్షోభం తలెత్తుందని అప్పట్లో అంచనాలు వేశారు. ఇలాంటి ఆందోళనల మధ్య, భారత వ్యతిరేక శక్తులు కూడా చురుగ్గా మారాయి. అయితే ఈ ప్రపంచ ఇంధన సంక్షోభం మన పౌరులపై ఎలాంటి ప్రభావం చూపకుండా అడ్డుకోగలగడం భారతదేశ సామర్థ్యానికి నిదర్శనం” అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొని ఉన్న అస్థిర పరిస్థితులను ప్రస్తావిస్తూ, భారతీయుల ఐక్యతే దేశానికి అతిపెద్ద రక్షణ కవచమని అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దేశంలో పేదరిక నిర్మూలన గురించి చర్చలు జరుగుతున్నాయి. పేదరికాన్ని తొలగిస్తామని చెప్పి ఇంతకు ముందు ఓట్లు అడిగారు.

కానీ దేశంలో పేదరికం ఏ స్థితిలో ఉందో మనందరికీ తెలుసు. పేదరికాన్ని తొలగిస్తామని నినాదాలు చేసిన వారేమో మరింత ధనవంతులు అయ్యారని మోదీ పేర్కొన్నారు. కానీ ప్రస్తుతం భారత్ అపూర్వమైన శక్తితో, దృఢ సంకల్పంతో ఉందని, దేశ ప్రజల్లో పెరుగుతున్న ఆత్మవిశ్వాసమే ఇందుకు కారణమని అన్నారు.

ఉక్కుమనిషికి ఘన నివాళులు

ఉక్కుమనిషి, మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ ఆయనకు ఘన నివాళి అర్పించారు. గుజరాత్‌లోని ఏక్తానగర్‌లో ఉన్న పటేల్ భారీ విగ్రహం స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద ప్రధాని పుష్పాంజలి ఘటించారు. దేశ సమగ్రతకు, భారతజాతి నిర్మాణానికి పటేల్ చేసిన సేవలను కొనియాడారు. దృఢమైన, సంపన్నమైన, సమర్థవంతమైన దేశ నిర్మాణానికి తన జీవితాన్ని అంకితం చేశారని తన సందేశంలో పేర్కొన్నారు. పటేల్‌కు నివాళులు అర్పించిన తర్వాత ఏక్తానగర్‌లో నర్మదా మాత విగ్రహం నుంచి రెప్లికా గార్డెన్ వరకు సాయుధ దళాల పరేడ్ అట్టహాసంగా జరిగింది. దాదాపు 10 వేల మంది పోలీస్, పారామిలటరీ దళాలు ఈ కార్యక్రమంలో కవాతు నిర్వహించాయి. వాయుసేన నిర్వహించిన అద్భుతమైన ఫ్లైపాస్ట్, భద్రతా బలగాల మోటార్ సైకిల్ విన్యాసాలు, డాగ్ స్క్వాడ్ ప్రదర్శనలు, మార్షల్ ఆర్ట్స్, అశ్వ, ఒంటె దళాల కవాతు చూపరులను ఆకట్టుకున్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన 4వేల 700 మంది కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భారతీయ సంస్కృతి, భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిచెప్పాయి. అనంతరం ప్రసంగించిన ప్రధాని మోదీ, దేశం బాహ్యం నుంచి ఎదురవుతున్న సవాళ్లకు పరిష్కారాలు అన్వేషిస్తున్న సమయంలో కొన్ని శక్తులు మాత్రం అబద్ధాలు, వదంతులు వ్యాప్తి చేస్తూ అస్థిరతను సృష్టించే ప్రయత్నంలో నిమగ్నమయ్యాయని మండిపడ్డారు. దేశంలో విభజన సృష్టించాలని కుట్ర చేస్తున్న దిమాగీ నక్సల్స్ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వ్యాఖ్యానించారు.

ఆ 53 రోజుల అక్రమ నిర్బంధంపై కోట్లాది ప్రజల స్పందనను ఎప్పటికీ మరువను

గత ప్రభుత్వ హయాంలో తాను 53 రోజుల అక్రమ నిర్బంధాన్ని ఎదుర్కొన్నానని, ఆ సమయంలో తనకు అండగా నిలిచిన కోట్లాది ప్రజల మద్దతును జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్వేగభరితంగా పేర్కొన్నారు. సరిగ్గా మూడేళ్ల క్రితం ఇదే రోజున (అక్టోబర్ 31) రాజమండ్రి జైలు నుంచి విడుదలైన సందర్భాన్ని పురస్కరించుకుని, ఆయన శనివారం ఒక సుదీర్ఘమైన, భావోద్వేగభరితమైన సందేశాన్ని పంచుకున్నారు. తన నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఆ 53 రోజులే అత్యంత కఠినమైనవని ఆయన అభివర్ణించారు.

అర్ధరాత్రి అరెస్టు ఒక కుట్ర

గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఘటనలను గుర్తు చేసుకుంటూ, “నాడు విధ్వంస పాలనను ప్రశ్నిస్తుంటే సహించలేని పాలకులు, ప్రజలను, ప్రతిపక్షాలను అణచివేయాలని చూశారు. అందులో భాగంగానే నంద్యాలలో కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా నన్ను అర్ధరాత్రి అన్యాయంగా అరెస్టు చేశారు. అది కుట్రపూరిత అరెస్టు, అక్రమ నిర్బంధం అని అందరికీ తెలుసు” అని చంద్రబాబు ఆరోపించారు. నిర్బంధంతో తనను ఒంటరిని చేయాలనుకున్న కుట్రలు, యావత్ తెలుగు జాతి తిరుగుబాటుతో బద్దలయ్యాయని ఆయన అన్నారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో మళ్లీ ప్రజల్లోకి వచ్చానని తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా వెల్లువెత్తిన మద్దతు

తాను జైల్లో ఉన్నప్పుడు రాష్ట్రం, దేశం అనే తేడా లేకుండా ప్రపంచవ్యాప్తంగా 60కి పైగా దేశాల్లోని తెలుగువారు, ప్రజాస్వామ్యవాదులు స్వచ్ఛందంగా తనకు సంఘీభావం తెలిపారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. “పల్లెల్లో సామాన్య మహిళల నుంచి ప్రపంచస్థాయి కార్పొరేట్ కంపెనీల సీతఅమ్మల వరకు, రైతుల నుంచి సాఫ్ట్‌వేర్ నిపుణుల వరకు, విద్యార్థుల నుంచి ప్రవాసాంధ్రుల వరకు.. సమాజంలోని ప్రతి వర్గం నుంచి వెల్లువెత్తిన మద్దతు అపూర్వం” అని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా, ఎంత నిర్బంధం ఉన్నా గచ్చిబౌలి స్టేడియంలో ‘సీబీఎన్ గ్రాటిట్యూడ్’ పేరుతో జరిగిన కార్యక్రమంలో వేలాదిగా తరలివచ్చిన యువత, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, ప్రొఫెషనల్స్ తన కోసం నినదించిన ఘటన జీవితాంతం గుర్తుండిపోతుందని అన్నారు.

కుటుంబ సభ్యులకు, ప్రజలకు కృతజ్ఞతలు

రాజకీయాలకు ఎప్పుడూ దూరంగా ఉండే తన అర్ధాంగి, కుటుంబ సభ్యులు సైతం ‘నిజం గెలవాలి’ అంటూ ప్రజల వద్దకు వస్తే, వారితో కలిసి ప్రజలు అడుగు వేసి నిజాన్ని గెలిపించారని చంద్రబాబు అన్నారు. ఆ కష్టకాలంలో తనకు మద్దతు పలికిన ప్రతి పౌరుడికి, కార్యకర్తకు, అభిమానికి, ప్రజాస్వామ్యవాదికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. “నాడు నా కష్టాన్ని తమ కష్టంగా భావించి స్పందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. మీ ప్రేమను, అభిమానాన్ని, నమ్మకాన్ని నా జీవితాంతం నిలబెట్టుకుంటాను. నా కోసం నిలిచిన మీ కోసం చివరి వరకు నిలబడతాను” అని ఆయన హామీ ఇచ్చారు.

మీ భవిష్యత్తే నా సంకల్పం.. ప్రజల నమ్మకం, అభిమానమే తన బలమని పునరుద్ఘాటించిన చంద్రబాబు, వారి భవిష్యత్తే తన సంకల్పమని స్పష్టం చేశారు. ప్రజలందరి మద్దతు, సహకారం, భాగస్వామ్యంతో 2047 నాటికి తెలుగు జాతిని ప్రపంచంలోనే నంబర్ 1 స్థానంలో నిలబెడతానని ప్రతిజ్ఞ చేశారు.

అమెరికా మళ్లీ దాడులు చేస్తే- అంతే గట్టిగా ఎటాక్ చేయండి

అమెరికాతో ఉద్రిక్తతల వేళ ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ కీలక ప్రకటన చేశారు. శత్రువుల నుంచి ఎదురయ్యే ఎలాంటి ముప్పులనైనా తక్షణమే ప్రభావవంతంగా, ఎటువంటి భౌగోళిక పరిమితులు లేని రీతిలో ఎదుర్కోవాలని ఆ దేశ సైనికాధికారులను ఆదేశించారు. ఇరాన్‌పై సైనిక దాడులు మళ్లీ మొదలైతే తీవ్రంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఇరాన్‌పై అమెరికా దాడులకు పాల్పడబోతోందని వార్తలు వచ్చిన నేపథ్యంలో మొజ్తబా ఖమేనీ తమ దేశ సాయుధ దళాల ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ క్రమంలో మొజ్తాబా ఖమేనీ ఈ వ్యాఖ్యలు చేశారు.

ఆ విషయాన్ని దేశ ప్రజలే నిర్ణయిస్తారు : ఖమేనీ

‘శత్రువులు (అమెరికా, ఇజ్రాయెల్) నుంచి ఎదురయ్యే ముప్పులను తక్షణమే ప్రభావవంతంగా అనియంత్రిత భౌగోళిక ప్రతిస్పందనతో ఎదుర్కోవాలి. ఒకవేళ శత్రువులు ఇరాన్‌పై కొత్తగా సైనిక లేదా ఉగ్ర దాడులను మళ్లీ ప్రారంభిస్తే ఆ యుద్ధాన్ని ఎప్పుడు, ఏ పరిస్థితుల్లో ముగించాలనేది ఇరాన్ సాయుధ దళాలు, దేశ ప్రజలే నిర్ణయిస్తారు. ఇరాన్‌పై దాడులు మళ్లీ మొదలైతే వాటిని దేశ సాయుధ దళాలు తీవ్రంగా ప్రతిఘటించాలి. ఇరాన్ రక్షణ సాంకేతికతను మరింత అభివృద్ధి చేయాలి. శత్రువులను ఎదుర్కొనేందుకు తెలివైన పోరాట సంసిద్ధత అవసరం” అని మొజ్తబా ఖమేనీ పేర్కొన్నారు.

ఇరాన్‌తో యుద్ధ ముగింపునకు మేము తొందరపడం లేదు : ట్రంప్

ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో యుద్ధాన్ని ముగించడానికి వాషింగ్టన్ తొందరపడటం లేదన్నారు. ఏడు నెలలుగా సాగుతున్న ఈ పోరును అసాధారణ యుద్ధంగా అభివర్ణించారు. నెలల తరబడి పోరాటం సాగుతున్నా, శాశ్వత పరిష్కారం కోసం చేసిన అనేక దౌత్యపరమైన ప్రయత్నాలు విఫలమైనప్పటికీ, కాలం తమకే అనుకూలంగా ఉందని పేర్కొన్నారు.

‘సైనికులు, పోలీసులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఇరాన్’

అమెరికాతో చర్చలు జరపడానికి టెహ్రాన్ ఆసక్తి చూపుతోందన్నారు ట్రంప్. ఇరాన్ తమ దేశ సైనికులు, పోలీసులకు జీతాలు కూడా ఇవ్వలేని స్థితిలో ఉందని ఆరోపించారు. ప్రస్తుతం చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని విమర్శించారు.

ఇరాన్‌తో యుద్ధం వల్ల అమెరికాపై పెద్దగా ఆర్థిక భారమేమీ పడలేదన్నట్లుగా వ్యాఖ్యానించారు. వెనెజువెలా నుంచి భారీగా ముడి చమురును రవాణా చేశామని, దానితో వచ్చిన ఆదాయంతో ఆ యుద్ధ ఖర్చు అంతా భర్తీ అయిందని చెప్పారు. అయితే వెనెజువెలా చమురు వల్ల ఎంత మేర ఆదాయం వచ్చిందో మాత్రం ట్రంప్ వెల్లడించకపోవడం గమనార్హం. ఇక, ఇరాన్‌తో యుద్ధం కోసం ఇప్పటి వరకు అమెరికాకు సుమారు 47 బిలియన్ డాలర్ల ఖర్చు అయిందని అంచనా.

చర్చల కోసం తాత్కాలిక ముసాయిదా

మరోవైపు, అమెరికా–ఇరాన్ మధ్య చర్చల కోసం ఒక తాత్కాలిక ముసాయిదా రూపొందించినట్లు సమాచారం. ఇరాన్ పద్ద ఉన్న యురేనియం నిల్వలను మూడో దేశానికి తరలించడం లేదా దాని రేడియోధార్మికతను తగ్గించడం ఆ ముసాయిదా ప్రతిపాదనల్లో ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఈ చర్చల్లో భాగంగా ఒప్పందం కుదిరిన ఏడు రోజుల్లో హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరవాల్సి ఉంటుంది. ఇరాన్ తన అణు కార్యక్రమాలపై, సముద్ర భద్రతపై చర్యలు తీసుకుంటే దానికి ప్రతిగా టెహ్రాన్‌పై విధించిన ఆంక్షలను, దిగ్బంధాలను అమెరికా సడలించాల్సి ఉంటుంది.

ఈ ఒప్పందం అమలయ్యేందుకు చైనా ఒక హామీదారుగా ఉండనుంది తెలుస్తోంది. ఇదిలా ఉండగా, అమెరికా–ఇరాన్ మధ్య దౌత్య సంబంధాలను పునరుద్ధరించేందుకు ఖతార్ చురుగ్గా యత్నిస్తోంది. కాల్పుల విరమణకు మార్గం సుగమం చేసేందుకు ఖతార్‌కు చెందిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం శుక్రవారం ఉదయం టెహ్రాన్ చేరుకున్నట్లు ఇరాన్ ప్రభుత్వ వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ తెలిపింది. ఖతార్ ప్రధాని, విదేశాంగ మంత్రి సీనియర్ సలహాదారు నేతృత్వంలో వచ్చిన ఈ బృందం అగ్రరాజ్యం అమెరికాతో సమన్వయం చేసుకుంటూ ఇరాన్ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

ఎల్‌నినో ఎఫెక్ట్.. తాగునీటి కోసం రూ.120 కోట్లు.. మంత్రి సీతక్క కీలక నిర్ణయం

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రత్యామ్నాయ తాగునీటి ఏర్పాట్ల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయ తాగునీటి అవసరాల కోసం రూ.120 కోట్లు కేటాయించినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఇతర జిల్లాల్లో తక్షణ అవసరాల కోసం ఒక్కో జిల్లాకు రూ.కోటి చొప్పున నిధులు ఆమోదించినట్లు తెలిపారు.

రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శనివారం ఉదయం మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రాంతాల్లో స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట బోరుబావులను అద్దెకు తీసుకోవడంతో పాటు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు. చేతిపంపులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ నీటి సరఫరా పథకాలు, బావులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ సరఫరాకు అంతరాయం ఏర్పడే గ్రామాలు, భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. నీటి పొదుపు, ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

ఇటీవల హైదరాబాద్, మేడ్చల్, ఖమ్మం, యాదాద్రి తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని సీతక్క సూచించారు. తాగునీటి వనరుల వద్ద ఉన్న ఇంకుడు గుంతలు, మ్యాజిక్ పిట్లలోకి నీరు చేరేలా చూడాలని, నిర్మాణంలో ఉన్న పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అనంతలో అమానుషం...





ప్రేమను కాదన్నందుకే.. రాప్తాడు మండలంలోని ఓ గ్రామానికి చెందిన బోయ సామాజిక వర్గానికి విద్యార్థిని మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. చదువులో చురుగ్గా ఉంటూ.. సహచర విద్యార్థినులతోనూ స్నేహంగా మెలిగే విద్యార్థినిని అమ్మాయి సొంతూరికి చెందిన సమీప బంధువు (వరుసకు మేనమామ)గా భావిస్తున్న హేమంత్ చాన్నాళ్ల నుంచి ప్రేమించాలంటూ వెంటబడుతున్నట్లు సమాచారం. అయితే తనకు ఇటువంటి ఇష్టం లేదని, ప్రేమా, దోమ అంటూ వెంటపడొద్దని, మంచిగా చదువుకొని అమ్మానాన్నకు చేదోడు వాదోడుగా నిలవాలనుకుంటున్నానని చెబుతూ పలుమార్లు సున్నితంగానే తిరస్కరించినట్లు తెలుస్తోంది. దీన్ని జీర్ణించుకోలేని హేమంత్ అవమానకరంగా భావించి ఆమెపై పగ పెంచుకున్నట్లు తెలుస్తోంది. తనకు దక్కనిది ఎవరికీ దక్కకూడదన్న కుట్రతో ఆమెను అంతమొందించాలని భావించి ఏకంగా కలప కోసం వాడే రంపాన్ని వెంటబెట్టుకొని తరగతి గదిలోకి ఒక్కసారిగా ప్రవేశించినట్లు పాఠశాల వర్గాలు తెలిపాయి. అప్పటికే అక్కడ ఉపాధ్యాయిని పాఠాలు చెబుతుండగా, విద్యార్థులంతా ఓపిగ్గా ఉంటున్నారు. అయితే నిందితుడు తన వెంట తెచ్చుకున్న మారణాయుధంతో విద్యార్థినిపై కనీసీరా విచక్షణారహితంగా దాడి చేయడంతో ఆమె రక్తపు మడుగులో పడిపోయి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. అడ్డుకోయిన మరో విద్యార్థిని కాళ్లపైనా అదే మారణాయుధంతో దాడి చేయడంతో ఆమెకు గాయాలయ్యాయి. ఉపాధ్యాయిని సహా సహచర విద్యార్థులందరినుద్దేశించి ఏ ఒక్కరూ ఉన్న చోటు నుంచి కదిలినా, తనను పట్టుకోవాలని చూసినా ఇక్కడే అడ్డంగా నరికేస్తానంటూ గట్టి గట్టిగా హెచ్చరికలు చేస్తూ అక్కడి అదృశ్యమైనట్లు చెబుతున్నారు. క్షణాల్లో ఈ ఘటన అందరికీ తెలిసిపోవడంతో ఈ ప్రాంత ప్రజలు, విద్యార్థులు, విద్యార్థి, ప్రజా సంఘాల వారు, పార్టీలకతీతంగా నేతల ఆందోళనలతో రాప్తాడు, అనంతపురం దద్దరిల్లిపోయింది. నిందితుడిని బహిరంగంగ

దేశంలో పేద ప్రజల సుఖ సంతోషాల కోసం భూములు పంచిన ఘనత ఇందిరాగాంధీ ది







సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎస్ రాజు 31 అక్టోబర్ 2026దేశ ప్రజల భద్రత కోసం క్లిష్ట పరిస్థితుల్లో తీసుకున్న నిర్ణయం వల్ల ఆమె తూటాలకు బలయ్యారు ఇందిరమ్మ ఇచ్చిన భూములే నేటికి పేదలకు జీవనాధారం గా మెరుగుపడిందిభూపంపిణీతో పేదల జీవితాల్లో వెలుగులు సంతోషాన్ని నింపిన ఏకైక నాయకురాలు ఓడీఎఫ్, బీడీఎల్, ఇక్రిశాట్ లాంటి గొప్ప సంస్థలను ఏర్పాటు చేసి సంగారెడ్డి జిల్లా అభివృద్ధి కి బాటలు వేసిందిమెదక్ ఎంపీ గా ప్రధాన మంత్రి హోదాలో ఈ ప్రాంతానికి విశేష సేవలందించారుఇందిరా గాంధీ బాటలోనే రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నడుస్తున్నారుసంగారెడ్డి లో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి వర్ధంతి కార్యక్రమంలో జగ్గారెడ్డి తన గొప్పతనాన్ని గుర్తుచేశారు

ఇందిరాగాంధీ హయాంలో పేదలకు పంపిణీ చేసిన భూములే నేటికీ అనేక కుటుంబాలకు జీవనాధారంగా నిలుస్తున్నాయని జగ్గారెడ్డి అన్నారు. ఆ భూములను సాగుచేసుకుంటూ పేదలు జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ 42వ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఐబీ చౌరస్తా వద్ద ఆమెకు నివాళు లర్పించారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. పేదలకు భూములు అందించి, వారికి ఆర్థిక భరోసా కల్పించడంలో ఇందిరాగాంధీది చారిత్రక పాత్ర అని కొనియాడారు. భూమిని పేద కుటుంబాల బతుకుదెరువుకు ఆధారంగా మార్చిన ఆమె కృషి మరువలేనిదన్నారు. బ్యాంకుల జాతీయీకరణతో సామాన్య ప్రజలకు బ్యాంకింగ్ సేవలను చేరువ చేశారని గుర్తుచేశారు.మెదక్ ఎంపీగా ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించిన ఇందిరాగాంధీకి సంగారెడ్డితో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. సంగారెడ్డిలో ఆమె పాల్గొన్న రెండు సభలను గుర్తుచేశారు. ప్రధాని హోదాలో జిల్లా పరిషత్ సమావేశంలోనూ పాల్గొన్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో ఓడీఎఫ్‌తోపాటు బీడీఎల్ పరిశ్రమల ఏర్పాటుకు ఆమె చేసిన కృషిని ప్రస్తావించారు.దేశ భద్రత కోసం క్లిష్టమైన నిర్ణయాలు తీసుకున్న ఇందిరాగాంధీ 1984లో తూటాలకు బలయ్యారని అన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ పాలన దేశ పారిశ్రామిక, ఆర్థికాభివృద్ధికి పునాదులు వేసిందని పేర్కొన్నారు. దేశం కోసం త్యాగాలు చేసిన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్‌గాంధీ, తన నానమ్మ ఇందిరాగాంధీ ఆశయాల బాటలో ప్రజల కోసం పనిచేస్తున్నారని జగ్గారెడ్డి అన్నారు

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి.. అధికారులకు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచించారు



సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎస్ రాజు 31 అక్టోబర్ 2026రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా చేపట్టాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అధికారులను కోరారు. కంది మండల కేంద్రంలో పీఎస్-ఎస్ (గూజూ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రంలో రైతులందరికీ సమాన ప్రాధాన్యత కల్పించాలని, ఎలాంటి దళారీ వ్యవస్థకు తావులేకుండా నేరుగా రైతుల నుంచే ధాన్యం సేకరించాలని సూచించారు. ప్రతి క్వింటాల్ ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్‌ను తప్పనిసరిగా అందించాలని, గత ఏడాది నుంచి పెండింగ్‌లో ఉన్న బోనస్‌ను సైతం వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

ఈ ఏడాది రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ కోతలు, పంట రుణాలు, ఎరువుల కొరత వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్ల సమయంలో గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు సరిపడా అందుబాటులో ఉంచాలని, ధాన్యం రవాణాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.కొనుగోలు కేంద్రంలో రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రైతు బీమా పరిహారాన్ని అర్హులైన రైతులందరికీ త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.

రైతు బాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటాయని, అన్నదాతకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, ప్రభుత్వ ప్రోత్సాహకాలు సకాలంలో అందేలా చూడాలని, రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కృష్ణ గౌడ్, ఖాజా ఖాన్, మోహన్ రెడ్డి, విజేందర్ రెడ్డి, నందకిశోర్, సాయి గౌడ్, ఆనంద్ రావు, దశరథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫినాయిల్ తాగి హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ప్రాణాలతో బయటపడ్డ నారాయణ ఖేడ్ మహాత్మ జ్యోతిరావు పూలే హాస్టల్ విద్యార్థి

ప్రతిను గురుకులాలు ఉన్నత అధికారులు సందర్శించాలి



సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎస్ రాజు 31 అక్టోబర్ 2026ప్రతి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాల్లో పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించి ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని సబ్ కలెక్టర్ వినపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రగతిశీల తల్లిదండ్రుల సంఘం జిల్లా అధ్యక్షులు నర్సాపూర్ శంకర్ సీ ఐ టీ యూ - డివిజన్ కార్యదర్శి రమేష్ లు మాట్లాడుతు నారాయణఖేడ్ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల హాస్టల్ లో హర్షిత్ గౌడ్ టెన్త్ క్లాస్ చదువుతున్నాడు అతను మొబైల్ హాస్టల్లోకి తీసుకురావడంతో ప్రిన్సిపాల్ కి మొబైల్ దొరికిందని భయంతో ఫినాయిల్ తాగి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితి బాగానే ఉంది కానీ ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా మహాత్మ జ్యోతిరావు పూలే గురుకులాల్లో పేరెంట్స్ కమిటీ ఏర్పాటు చేసి మీటింగ్ ఏర్పాటు చేయాలి దీంతోపాటు విద్యార్థులకు ఇలాంటి ఆలోచనలు రాకుండా ప్రతి అంశంపై సెమినర్స్ నిర్వహించి అవగాహన కల్పించాలి అప్పుడు ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయడం జరుగుతుంది కాబట్టి ప్రతి గురుకులాల్లో నెలలో రెండుసార్లు సెమినర్స్ సదస్సులు ప్రతినెల పేరెంట్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసే విదంగా చర్యలు తీసుకోవాలని అన్నారు ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా పై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పాఠశాలలను సందర్శించాలని అన్నారు కార్యక్రమంలో కే వి పి ఎస్ డివిజన్ నాయకులు మోహన్ తల్లిదండ్రుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు అశోక్ గౌడ్ నాయకులు శ్రీనివాస్ ఉన్నారు

పార్టీని గ్రామ గ్రామానికీ తీసుకెళ్తాం: నేనావత్ శంకర్ నాయక్

తెలంగాణ రక్షణ సేన ఎస్టీ విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియామకమైన సందర్భంగా ప్రత్యేక పూజలు



సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎస్ రాజు 31 అక్టోబర్ 2026తెలంగాణ రక్షణ సేన పార్టీని గ్రామ గ్రామానికీ తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆ పార్టీ ఎస్టీ విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నేనావత్ శంకర్ నాయక్ అన్నారు.శనివారం గణేష్గడ్డలోని సిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తనకు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు అప్పగించిన సందర్భంగా పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి నెమలికొండ వేణుమాధవ్, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి శ్రీ సిద్ధి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారితో కలిసి శంకర్ నాయక్ విలేకరులతో మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉచిత విద్య, వైద్యం అందించడం, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అధికారం కల్పించడం, సామాజిక న్యాయం సాధించడం లక్ష్యంగా కవితమ్మ ప్రజా పోరాటానికి శంఖారావం పూరించారని అన్నారు. తెలంగాణ రక్షణ సేన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ముఖ్యంగా గిరిజనులు, బడుగు బలహీన వర్గాలను పార్టీతో అనుసంధానం చేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి నెమలికొండ వేణుమాధవ్‌తో పాటు రాష్ట్ర నాయకులు రూప్‌సింగ్, కల్యాణ్ నాయక్, రవిచంద్ర, అర్చన సేనాపతి, తయితర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, బస్వరాజ్, ఎర్ధనూరు ఉప సర్పంచ్ పరమేశ్ నాయక్, విశాల్ నాయక్, నవీన్ నాయక్, ప్రకాష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల చరిత్రలు తెలుసుకో.... అవగాహనా లేని బెదిరింపులు కాదు...! బహుజన ప్రజా సంఘాల నాయకులు సూచన.

ఎర్రరం దేవదాస్ బహుజన చైతన్య సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు





సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి ఎస్ రాజు 31 అక్టోబర్ 2026నిన్నటిరోజు సంగారెడ్డి లోని ఏమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పక్కన మహనీయులైన మహాత్మ జ్యోతిభా పూలే, బాబు జాగ్జీవన్ రామ్ విగ్రహాలకి అడ్డుగా రాజకీయ నాయకుల పేర్లు వాడుకుని అక్రమంగా షెడ్డులు వేసుకుని బహుజన సంఘాల నాయకులు చూసి ఇక్కడ ఎందుకు వేస్తున్నరు మహనీయుల విగ్రహాలకి అడ్డుగా అంటె దురుసుగా ప్రవర్తించి ఏంచేసుకుంటారో చేసుకోండి అంటూ రాజకీయ నాయకుల పేర్లు చెబుతూ బెదిరింపులకి పాల్పడటంతో సంబంధిత అదకారులకి సమాచారం ఇవ్వడం జరిగింది, ఈరోజు బహుజన సంఘాల నాయకులు అక్కడికి చేరుకొని అట్టి అక్రమ నిర్మాణాలని తొలగించడం జరిగింది ఈ సందర్భంగా సహకరించిన సంబంధిత డిప్పర్ట్మెంట్స్, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్,ఫారెస్ట్, ఎలక్రీసిటి,పోలీస్,మున్సిపల్,ఆర్డబి డిపార్ట్మెంట్ ఆదికారులకి బహుజన ప్రజా సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమం లో కసిని.శ్రీకాంత్, కమగాల్ల.నాగరాజు, రమణి.అనిల్, బిక్షపతి ఎల్.వేణుగోపాల్, ఆసిని.రాజు, ఎర్రారం.దేవదాస్, యాదగిరి, సురేష్, శ్రీధర్ మహేందర్, పి.అశోక్, అఖిల్ యాదవ్, కొత్తగల్ల.మల్లేష్ యాదవ్,అలిగే దాస్ తదితరులు పాల్గొన్నారు

సైబర్ క్రైమ్ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

నారాయణఖేడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీశైలం



సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ ఎస్ రాజు 31 అక్టోబర్ 2026 సంగారెడ్డి జిల్లా లోని నారాయణ ఖేడ్ నియోజకవర్గంలో,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటుచేసిన విద్యార్థులతో ముఖాముఖిప్రతి ఒక్కరూ ఇంటర్నెట్ఉపయోగించి సోషల్ మీడియాను బాగా వాడుతున్నారని అందులో కూడా విద్యార్థులు ఎంతగానో ఉపయోగిస్తున్నందున వారందరూ సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని నారాయణ ఖేడ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీశైలం అన్నారు. శనివారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏర్పాటు చేసిన సైబర్ భద్రత సురక్షిత ఇంటర్నెట్ సురక్షిత విద్యార్థి అనే అంశంపై మాట్లాడుతు ప్రతి ఒక్కరూ ఆండ్రాయిడ్ సెల్ వాడుతున్నందున ప్రస్తుతం ఏపీకే ఫైల్ లాంటివి అనేకం వస్తున్నాయని వాటిని ఓపెన్ చేయకుండా జాగ్రత్తపడాలన్నారు . అదేవిధంగా సైబర్ మోసగాళ్లు వివిధ రకాలుగా కాళ్లు చేసి అందర్నీ ఇబ్బందులు గురి చేస్తున్నారని దీని పట్ల కూడా జాగ్రత్త ఉండాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులను మహిళలు ఎవరైనా వేధిస్తే ఫోక్సు చట్టం అమలు ఉందని విద్యార్థులు భయపడకుండా తమకు ఎవరైనా ఇబ్బందులు గుర్తు చేశారు ఎవరికైనా ఎలాంటి సహాయం అవసరం ఉన్న 100 కు కాల్ చేయాలని సైబర్ క్రైమ్ కు గురైతే 1930 కు కాల్ చేసి వివరాలను చెప్పాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతమన్నారు . ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం యాదగిరి, ఉపాధ్యాయులు సునంద, బసమ్మ, అశోక్ గౌడ్ చంద్రశేఖర్, సంగ్రామ్, భరోసా సభ్యులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు

ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో సర్దార్ వల్ల భాయ్ పటేల్ జయంతి



సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి బ్యూరో:భారత దేశ మొదటి ఉప ప్రధాని భారత స్వాతంత్ర సమరయోధుడు హైద్రాబాద్ సంస్థానంతో పాటు పందలాది సంస్థలాను భారత యూనియన్ లో విలీనం చేసి భారత దేశ ఐక్యతకు కృషి చేసి నవ భారత నిర్మాణనికి కృషి చేసి ఉక్కు మనిషిగా ఖ్యాతి పొందిన సర్దార్ వల్ల భాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా శనివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో సర్దార్ పటేల్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర, ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సభ్యులు దొర్తల సుమన్ తదితరులు ఉన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

-నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



బెజ్జంకి సమస్త ప్రక్షాళనం : మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీ వర్ధంతిని మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. దేశానికి ఇందిరాగాంధీ అందించిన సేవలను, దేశాభివృద్ధిలో పోషించిన పాత్రను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ కత్తి రమేష్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పర్న సంతోష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇస్కిల్ల ఐలయ్య, స్పోక్ పర్సన్ జెల్లా ప్రభాకర్,వార్డు మెంబర్ బొనగం రమేష్, మహేందర్ రెడ్డి, నరేష్,వేణు , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి

--ఎఐటియుసి సంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రెహ్మాన్, వెంకటరాజం

-జిల్లా వ్యాప్తంగా ఎఐటియుసి 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి :ఎఐటియుసి 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం సంగారెడ్డి జిల్లాలోని వివిధ పరిశ్రమలు, ప్రభుత్వ ఆస్పత్రి, ఆర్టీసీ డిపోల వద్ద సంగారెడ్డి పట్టణం, మండలాల్లోని కార్మిక సంఘాల అడ్డాల వద్ద ఎఐటియుసి సంగారెడ్డి జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జెండాలను ఆవిష్కరించి కార్మికుల హక్కుల కోసం పోరాటాన్ని కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎఐటియుసి సంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎంఏ.రెహ్మాన్, వెంకటరాజం మాట్లాడుతూ... కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం ఎఐటియుసి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధానాలను కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తే రాబోయే కాలంలో కార్మికుల పక్షాన మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, వేతనాలు, సంక్షేమం కోసం ఎఐటియుసి తన ఆవిర్భావం నుంచి నిరంతరం పోరాడుతోందని తెలిపారు. కార్మికుల ఐక్యతను మరింత బలోపేతం చేసి హక్కుల సాధన కోసం ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం భవిష్యత్తులోనూ నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎఐటియుసి సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్ గుప్తా, శంకరప్పా, ప్రభుత్వ ఆసుపత్రి నాయకులు భాను, ప్రవీణ్ కుమార్, సుధాకర్, వాసు, పద్మ, భరత్, లింగమయ్య, బీహెచ్ఈఎల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, రాజ్ కుమార్, సతీష్, ప్రవీణ్, ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు విజయ్ గౌడ్, రాజు, బోయిని ప్రసాద్, సునీత, మానస, శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దేశ సమగ్రత సమైక్యత కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నత నాయకురాలు ఇందిరాగాంధీ

-మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కి ఘననివాళులు



సమస్త ప్రక్షాళనం – మండల కేంద్రమైన రేగోడు లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 42 వ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.రైకోడ్ పిసిసి మెంబర్ కిషన్, మండలం పార్టీ అధ్యక్షులు దిగంబర్ రావ్ ఇందిరాగాంధీకి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమగ్రత, సమైక్యత కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నత నాయకురాలు ఇందిరాగాంధీ అని ప్రపంచంలోనే ఇందిరాగాంధీ ఉక్కు మహిళగా పేరు పొందారని తెలిపారు. దేశం సురక్షితంగా ఉండాలని ఉగ్రవాదుల తూటాలకి ఇందిరా గాంధీ బలయ్యారన్నారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న హయాంలో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు.యువత ముఖ్యంగా మహిళలు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఏ విధంగా తమ తమ రంగాల్లో వృత్తి, వ్యవహారపరంగా ఎలా ఉండాలనేదానికి ఇందిరా గాంధీ ఆదర్శంగా నిలిచారు. అందుకే మరోసారి ఇందిరమ్మ లాంటి నాయకురాలు ఆమె ఇచ్చిన స్ఫూర్తి ఈ దేశ యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రపంచ స్థాయిలో నిలిచిన నాయకురాలు ఇందిరాగాంధీ అని కొనియాడారు. అత్యధిక కాలం ప్రధానిగా చేసిన ఇందిరా గాంధీకి కాంగ్రెస్ పక్షాన ఘన నివాళులు అర్పిస్తున్నట్లు దిగంబర్ రావు పేర్కొన్నారు.కార్యక్రమం లో మాజీ జడ్పిటిసి రాజేందర్ పాటిల్,మాజీ కోష్టన్ సభ్యులు చోటుమియా,మాజీ ఎంపీ టి సి నరేందర్,వాట్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్,కృష్ణ, భాస్కర్,మోహన్, శివకుమార్, యాదయ్య,పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి గారితో కలిసి ప్రాచీన్ గ్లోబల్ హాస్పిటల్ ప్రారంభోత్సవం పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్







సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎస్ రాజు 31 అక్టోబర్ 2026 మెరుగైన వైద్య సేవలుఅందించాలివ్యాపారంగా కాకుండా నిరుపేద కుటుంబాలను కూడా మానవత దృక్పథంతో కూడిన వైద్య సేవలు అందించాలి పటాన్ చెరువు ఎమ్మెల్యే సూచన పటాన్‌చెరు పట్టణంలో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఏర్పాటు చేసిన ప్రాచీన్ గ్లోబల్ హాస్పిటల్ ప్రారంభోత్స వ మాద్రి పృథ్వీరాజ్ ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాద్రి దేవేందర్ రాజు తదితర ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.అత్యాధునిక వైద్య పరికరాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, సమగ్ర వైద్య సేవలతో కూడిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పటాన్‌చెరు ప్రాంతంలో అందుబాటులో రావడం సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఆసుపత్రి అంటే కేవలం వ్యాపారం కాదు.. ఆపదలో ఉన్న ప్రాణాలకు భరోసా కల్పించే సేవా మందిరం. ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండేలా, మానవత్వం మరియు సేవాభావంతో వైద్య సేవలు అందించడం ఎంతో అవసరం. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రాచీన్ గ్లోబల్ హాస్పిటల్ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిస్తూ ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

'ప్రధాని సీటు కోసం నెహ్రూనే ఓట్ చోరీ చేశారు'- కాంగ్రెస్ మాక్ పార్లమెంట్‌కు బీజేపీ కౌంటర్



భారతదేశ చరిత్రలో మొట్టమొదటి 'ఓట్ చోరీ' పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ద్వారానే జరిగిందని భారతీయ జనతా పార్టీ ఆరోపించింది. సర్దార్ వల్లభభాయి పటేల్‌కు దక్కాల్సిన పదవిని, ఓట్ చోరీ చేసి నెహ్రూ ప్రధాని అయ్యారని విమర్శించింది. దిల్లీలో ఇండీ కూటమి శనివారం నిర్వహించిన మాక్ పార్లమెంట్‌కు బీజేపీ ఎంపీ సంబిత్ పాత్ర కౌంటర్ ఇస్తూ ఈ ఆరోపణలు చేశారు. సీఈసీ జ్ఞానేశ్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష కూటమి చేసిన 'ప్రజా అభిశంసన' తీర్మానాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు.దిల్లీలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో సంబిత్ పాత్ర మాట్లాడుతూ, ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన ఆరోపణలపై స్పందించారు. దేశ చరిత్రలో 'ఓట్ చోరీ' అనేది కాదనలేని వాస్తవమని, అయితే దీనికి గాంధీ కుటుంబానికి చెందిన నెహ్రూనే ప్రధాన సూత్రధారి అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో భారతదేశ మొదటి ప్రధానమంత్రిగా నెహ్రూ బాధ్యతలు చేపట్టడంపై సంబిత్ పాత్ర నేరుగా విమర్శలు గుప్పించారు.

'ఓట్ చోరీ గురించి ఖర్గే చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం ఉంది. చరిత్రలో నిజంగానే ఓట్ల దొంగతనం జరిగింది. కానీ అది గాంధీ కుటుంబంలోని మొదటి వ్యక్తి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ద్వారానే జరిగింది. ఆయన అప్పట్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రముఖ నాయకుల ఓట్లను దొంగిలించారు. సర్దార్ వల్లభ్‌భాయి పటేల్‌ను ప్రధానమంత్రిగా ఎన్నుకోవడానికి ఆ నాయకులు బ్యాలెట్ బాక్సులో ఓట్లు వేశారు. కానీ, ఆ ఓట్లను దొంగిలించి నెహ్రూ దేశానికి ప్రధానమంత్రి అయ్యారు. నెహ్రూ ప్రజలు ఎన్నుకున్న ప్రధానమంత్రి కాదు' అని బీజేపీ ఎంపీ అన్నారు.

'ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు'– సంబిత్ పాత్ర

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు వ్యతిరేకంగా ఇండీ కూటమి చేపట్టిన ఈ 'ప్రజా అభిశంసన' సమావేశాన్ని సంబిత్ పాత్ర తప్పుబట్టారు. ఇలాంటి నాటకాలతో కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందని మండిపడ్డారు. ఓట్ల దొంగతనానికి పాల్పడిన మొట్టమొదటి వ్యక్తి నెహ్రూనే అని, కాంగ్రెస్ మిత్రపక్షాలు తెలుసుకోవాలని అన్నారు. ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ ఐఆర్‌ను సమర్థిస్తూ, క్షేత్రస్థాయిలో ఓటర్ల ధ్రువీకరణకు అధికారులు చేస్తున్న ప్రక్రియను వివరించారు.

'దేశంలోని పలు రాష్ట్రాల్లో ప్రస్తుతం ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగుతోంది. వివిధ రాష్ట్రాల్లో 13 కోట్ల మంది పేర్లను ఇంకా తుది ఓటర్ల జాబితాలో చేర్చలేదు. అయితే ఈ ప్రక్రియలో అధికారులు 'ఘాణ' ఫార్ములా ద్వారా ఓట్ల వడపోత కార్యక్రమం చేస్తున్నారు. అంటే 'గైర్హాజరు', 'షిఫ్టింగ్, 'డెత్', 'డూప్లికేట్' అనేది దీని అర్థం. ఎస్ఐఆర్ ఫారంతో బీఎల్‌వోలు ప్రతి ఓటరు ఇంటికి మూడుసార్లు వెళ్తున్నారు. దానిని ఓటర్ల సమక్షంలో వాళ్లే పూరిస్తున్నారు. ఈ మూడుసార్లలో ఏ ఒక్కసారైనా మీరు ఇంటివద్ద లేకపోతే, మిమ్మల్ని 'గైర్హాజరు'గా గుర్తిస్తారు. ఇలా ఈ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు లోబడే జరుగుతుంది. ప్రతిపక్షాలు ఎన్నికల్లో గెలవలేక ఈవీఎం, ఓటర్ల జాబితా అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నాయి' అని సంబిత్ పాత్ర పేర్కొన్నారు.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.